


# నవభూమి

జిల్లా అనుబంధం

29 ఆగస్టు,2025 శుక్రవారం పేజీలు:12

www.epaper.navabhoomi.in


## నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన

# ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** గణేష్ నవరాత్రుల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనోత్సవానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన ఏర్పాట్లను చేయడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా గోదావరి నది కరకట్ట వద్ద జరుగుతున్న నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ ఉన్న అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తూ ప్రమాదకరంగా మారుతున్న క్రమంలో పరిసర ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరి నదీ ప్రవాహాన్ని వీక్షించేందుకు కరకట్ట మీదకు ఎవరూ రాకూడదని సూచించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో కరకట్ట మీద ఎవరైనా సంచరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు. ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కరకట్ట పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. నిమజ్జనోత్సవానికి గణేష్ ప్రతిమలను తీసుకొని వచ్చే ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,భద్రాచలం సీఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

■ ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది. గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతుందని తెలియజేశారు. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచించారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని తెలిపారు. ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు, వాగులు, వంకల వద్దకు



వీడియోల కోసం, సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఎవరైనా విపత్కర పరిస్థితుల్లో ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

## భారీ వర్షాలకు కూలిపోయిన

# ఇళ్లు కట్టిస్తాం

■ నష్టపోయిన రైతులను ఆదుకుంటాం: పొంగులేటి

■ మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కేవలం గంట వ్యవధిలో

700 మిల్లీ మీటర్ల వర్షపాతం..నిండిన నీటి వనరులు

■ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు

■ రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** వర్షాల కారణంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కూలిపోయిన ఇళ్లను తిరిగి కట్టిస్తామని, నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం విపత్తుల నిర్వహణ శాఖ అధికారులతో మంత్రి సమీక్షించారు. వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రహదారులను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నామన్నారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కేవలం గంట వ్యవధిలో 700 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని, దీనివల్ల నీటివనరులు పూర్తిగా నిండిపోయి వరద నీరు ఉధృతంగా ప్రవహించిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని వెల్లడిం చారు. సిరిసిల్ల జిల్లా నర్మల గ్రామం వద్ద మానేరు వరదల్లో చిక్కుకుపోయిన ఐదుగురిని హెలికాప్టర్ ద్వారా రక్షించినట్లు వివరించారు.

## ఇందిరమ్మ ఇళ్లకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన

# ఇటుకలు అందించడానికి ప్రత్యేక చర్యలు

■ కలెక్టర్ జితేష్ వి.పాటిల






**కొత్తగూడెం ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం పనులకు నాణ్యమైన ఇటుకలను తక్కువ ఖర్చుతో అందించడానికి మణుగూరు మండలం దమ్మక్కపేట సమీపంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్) వద్ద ఫ్లై యాష్ వినియోగంతో నాణ్యమైన ఇటుకలు తయారీ విధానాన్ని గురువారం కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇటుకల తయారీ విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. జిల్లాలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ఉపాధి హామీ పథకం పనులలో అధిక నాణ్యత కలిగిన నిర్మాణ సామాగ్రి అందించడం ప్రధాన లక్ష్యం అని కలెక్టర్ తెలిపారు. ఫ్లై యాష్ వినియోగం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని, ఉత్పత్తి తర్వాత మిగిలిన వ్యర్థ పదార్థాన్ని సమర్థవంతంగా వినియోగించి ఇటుకలని తయారుచేసి ఉపయోగించవచ్చని చెప్పారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా విస్తృతంగా ఇటుకలను తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ఉపాధి హామీ పథకం పనుల్లో అధిక నాణ్యత కలిగిన నిర్మాణ సామాగ్రి అందించడం ముఖ్యమైనది అని, ఇసుక, సిమెంట్, ఫ్లై యాష్, మట్టి (క్లే) మిశ్రమాలతో ఇటుకలు తయారీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ధరలో, నాణ్యమైన ఇటుకలను అందించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. వీటిపై విస్తృత ప్రచారం జరగడం ద్వారా జిల్లాలో పెద్ద ఎత్తున ఇటుకల తయారికి దోహదం అవుతుందని, తద్వారా లబ్ధిదారులు నేరుగా లాభపడగలరని తెలిపారు. ఆగస్టు 30న బీటీపీఎస్‌లో మూడు మిషన్ల ద్వారా వివిధ మిశ్రమాలతో నాణ్యమైన ఇటుకలను తయారుచేసే విధానంపై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించడుతుంది అని, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, ఔత్సాహికులు పెద్ద ఎత్తున పాల్గొని శిక్షణ పొందవచ్చని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్‌లు,సూపర్డెంట్ ఇంజనీర్లు, పంచాయతీరాజ్ అధికారులు, ఉపాధి హామీ పథకం అధికారులు, గృహ నిర్మాణ విభాగ ఇంజనీర్లు, తాసిల్దార్, ఎంపీడీవో, ఏపీవో, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు

## కట్టలేరు నదికి పెద్దఎత్తున వరద





తాసిల్దార్ మన్నె ఉషా శారద ఆర్ఐలు రవికుమార్,జగదీశ్‌లతో కలిసి ఎర్రుపాలెం లింక్ వరద నీటి పరిశీలన

# గణనాథునికి ఘనంగా స్వాగతం

## మండల వ్యాప్తంగా వేడుకగా వినాయక చవితి



**టేకులపల్లి ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** వినాయక చవితి పండుగను మండల వ్యాప్తంగా వేడుకగా జరుపుకున్నారు. మండలంలోని మారుమూల గ్రామాలతో సహా అన్ని పల్లెల్లో గణనాథుని విగ్రహాలను మేళ తాళాలు ఊరేగింపుతో తీసుకువచ్చి మండపాలలో సాంప్రదాయ పూజ నిర్వహణలతో ప్రతిష్ఠించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథుడు తొమ్మిది రోజులపాటు భక్తుల పూజలు అందుకోనున్నాడు. మండల కేంద్రం టేకులపల్లి క్రాస్ రోడ్, బస్టాండ్ సెంటర్లో గణపతి విగ్రహాలను అత్యంత వైభవో పేత భక్తుల ఊరేగింపు కేరింతల నడుమ వివిధ రూపాల్లో అలంకరించిన మండపాల్లో ప్రతిష్ట చేశారు. టేకులపల్లి క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన గణపతి వేడుకలను స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సామూహిక కుంకుమ పూజ, ఆదివారం అన్న ప్రసాద వితరణ, అదేవిధంగా ఇతర రోజుల్లో మహిళా భక్తులకు వివిధ అంశాలల్లో పోటీలు జరగనున్నాయి. విజేతలకు బహుమతులు అందజేస్తారు.

# అంగరంగ వైభవంగా కొలువైన గణ నాధుడు



**గుండాల ఆగస్టు 28 నవభూమి:** గుండాల మండల కేంద్రంలోని రామాలయం సెంటర్ లో సుభాష్ నగర్ లో వినాయక చవితి పండుగ పురస్కరించుకొని వినాయకుడి పూజ కార్యక్రమం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సుభాష్ నగర్ సెంటర్ లో పూజా కార్యక్రమాల్లో విగ్రహం దాత అయిన కోడూరి శ్యామ్ - సువర్ణ దంపతులచే పూజ నిర్వహించారు. అనేక సంవత్సరాలుగా సుభాష్ నగర్ లో గణేష్ ఉత్సవ కమిటీ సమన్వయంతో గణేష్ ఉత్సవం వైభవంగా జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా విడుదల



**టేకులపల్లి ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** త్వరలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటర్ల జాబితాను గురువారం స్థానిక ఎంపీడీవో మల్లీశ్వరి తన కార్యాలయంలో విడుదల చేశారు. అదేవిధంగా మండలంలోని 36 గ్రామ పంచాయతీలకు సంబంధించిన వార్డుల వారి ఓటర్ లిస్టులను ఆయా గ్రామపంచాయతీలో విడుదల చేసి ప్రదర్శింప చేశారు. ఈ ఓటర్ లిస్టులు ఆయా పంచాయతీలకు చెందిన ఓటర్లకు అందుబాటులో ఉంటుంది. ఓటర్లు తమ ఓటు హక్కును జాబితాలో సరి చూసుకోవచ్చు. మండలంలోని 36 గ్రామ పంచాయతీల్లో మొత్తం 312 వార్డులు ఉన్నాయి. ఆ వార్డులో పోలింగ్ స్టేషన్ల వివరాలు, ఓటర్ల వివరాలను ఆ జాబితాలో తెలియజేయడం జరిగింది.

# గుండాల చేరుకున్న పిడిఎస్‌యు విద్యార్థి పోరుబాట యాత్ర

- విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది
- శిధిలావస్థలో ఉన్న గుండాల వసతి గృహాలకు మరమత్తులు చేపట్టాలి
- పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ





**గుండాల ఆగస్టు 28 నవభూమి:** తెలంగాణలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, హై స్కూల్ స్థాయి నుండి యూనివర్సిటీల స్థాయి వరకు ప్రభుత్వ విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. గురువారం గుండాల చేరుకున్న విద్యార్థి పోరబాటయాత్ర సందర్భంగా ఉండాల మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సందర్భంలో విద్య అభివృద్ధికి 15 శాతం నిధులు కేటాయిస్తామని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మూడుసార్లు ప్రవేశపెట్టిన బడ్జెట్లో 7 శాతానికి మించి బడ్జెట్ ను కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా, శిధిలావస్థలో ఉన్న పాఠశాల, కళాశాల భవనాలకు మరమ్మత్తులు చేపట్టకుండా, మరుగుదొడ్లు రక్షిత మంచినీటి సమస్య, విద్యార్థులకు కంప్యూటర్ విద్య లేమి, ప్రహరీ గోడల సమస్యలతో మరమ్మతులు చేయాలని కొట్టుమిట్టాడుతున్న విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాల్సింది పోయి మరింత సంక్షోభంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం నెట్టేస్తుందని అన్నారు. పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేతలు మునిగెలా శివ ప్రశాంత్, బానోత్ నరేందర్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కొత్త మెనూ రూపొందించారు గాని దానికి సంబంధించిన మెనూ ప్రకారం కిరాణం అందించడంలో వైఫల్యం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుండాల మండలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల శిధిలావస్థలో ఉందని తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని, షెడ్యూల్ కులాలకు సంబంధించిన ఎస్సీ ఎస్టీ మరియు గురుకుల వసతి గృహాలలో మరుగుదొడ్ల దుర్వాసన వస్తున్నాయని తక్షణమే మరమ్మతులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, బెస్ట్ అవేలబుల్ స్కీమ్ పెండింగ్ బిల్లులు 200 కోట్లు విడుదల చేయాలని, సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న కాస్మోటిక్, డైట్ బిల్లును విడుదల చేయాలని భద్రాచలం కేంద్రంగా లా కాలేజ్ ని, ఇల్లందు కేంద్రంగా ప్రభుత్వ ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి పోరుబాటయాత్ర గుండాలకు చేరుకున్న సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు, మాచర్ల సత్యం, ఈసం శంకర్, కొమరం శాంతయ్య, వాంకుడోత్ అజయ్, మంగయ్యలు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి మాట్లాడారు. అదేవిధంగా పిడిఎస్యు సంఘంలో పనిచేసిన పూర్వ విద్యార్థులు తౌడిశెట్టి నాగరాజు,యాసారపు తిరుపతి, రేహాన్ చోటు యాత్రకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బి.సాయి, రామ్ చరణ్, అబ్దుల్ గని, శ్రావణి, సంధ్య, హేమంత్, లోకేష్, విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి ఉత్సవాలు

- సామూహిక సమావేశ వేదికను ప్రారంభించిన
- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్







**భద్రాచలం ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** తొలి పూజలు అందుకునే వినాయకుడు విఘ్నాలను తొలగించే దేవుడు, విజయాలను ప్రసాదించే దైవం వినాయకుడని వక్రతుండం ఓంకారానికి ప్రతీక అని, సూర్ప కర్ణుడు అంటే చేటల వంటి చెవులు ఉన్న వాడు అని అర్థం, కోరిన శ్రద్ధతో వింటున్న వాడని, లంబోదరుడు అంటే తన పొట్టలో పెట్టుకొని కాపాడుకునేవాడని భావమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు ఐటీడీఏ కార్యాలయం ఉద్యోగులు నివాసం ఉంటున్న సముదాయాలలో వరసిద్ధి వినాయక గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్టించిన వినాయక భక్తి మండలి కార్యక్రమంలో ఆయన ఐటీడీఏ నివాస గృహాలలోని కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు నూతనంగా నిర్మాణం చేపట్టిన ఐటీడీఏ ఉద్యోగుల సామూహిక నివాస వేదికను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులలో మొట్టమొదటి పండుగ వినాయక చవితి అని, మనం ప్రతిరోజు ఇంట్లో పూజా కార్యక్రమాలు చేసిన మొట్టమొదటిగా విఘ్నేశ్వరుని పూజిస్తామని అలాగే ఏ పూజా కార్యక్రమం చేసిన మొదటిగా విగ్నేశ్వరుని పూజించిన తర్వాతనే పూజలు చేస్తామని ఆయన అన్నారు. మనకు ఎన్ని కష్టాలు వచ్చినా ముందుగా దేవుని ప్రార్థిస్తామని అటువంటి దేవుడు విగ్నేశ్వరుడని, గోరంత భక్తితో పూజించిన కొండంత అనుగ్రహాన్ని వర్షించే ఆకాశమంత దేవుడు గణపతి అని ఆయన అన్నారు. కుటుంబం అన్న తర్వాత కుటుంబాన్ని పోషించుకుంటూ ఎన్ని బాధలు ఉన్న ముందుగా భగవంతుని ప్రార్థిస్తామని, ఎన్ని బాధలు ఉన్నా మన ప్రయత్నంతో పాటు దేవుని తలుచుకుంటే అన్ని విఘ్నాలు తొలగిపోతాయని ప్రతి ఒక్కరికి నమ్మకం ఉన్నందున మనం రోజు పూజించే దేవుళ్లతో పాటు మన ప్రయత్నం కూడా ఉంటే ఏ కార్యమైనా సాధిస్తామని ఆయన అన్నారు. ఐటీడీఏ భద్రాచలం ఉద్యోగులు నివాసం ఉంటున్న ఈ ప్రదేశంలో వినాయకుని ప్రతిష్ట కార్యక్రమంలో నేను పాలుపంచుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని, ఎటువంటి పూజా కార్యక్రమాలు చేసిన నేను తప్పకుండా పాల్గొంటానని ఆయన అన్నారు. ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న నాకు సంప్రదించవచ్చని తప్పకుండా అందరికీ సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, టి ఏ శ్రీనివాస్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకుడు వెంకటస్వామి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీలబాయి, సురేష్ జూమ్ లాల్, కళ్యాణ్ కుటుంబ సభ్యులు, కమిటీ సభ్యులు మాధవి, స్వరూప, విజయ, విజయలక్ష్మి ,కళావతి, సీతమ్మ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అమరవీరులకు గుండాల లో ఘనంగా నివాళులు



**గుండాల ఆగస్టు 28 నవభూమి:** గుండాల మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కార్యాలయంలో గురువారం. మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి కొమరం శాంతయ్య అధ్యక్షతన వహించగా డివిజన్ కార్యదర్శి ఈసం శంకరన్న లు మాట్లాడుతూ విద్యుత్ అమరవీరులకి నేటికీ 25 సంవత్సరాలు. 28 ఆగస్టు 2000 సంవత్సరంలో ఆనాడు ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలపై విద్యుత్ ఛార్జీలు భారం సరిహంది కాదని 9 వామపక్ష పార్టీలు కలిసి చలో అసెంబ్లీ పిలుపునివ్వడం జరిగింది. ఆ పిలుపులో భాగంగా ఆగస్టు 28వ రోజున పెద్ద ఎత్తున వేలాది మంది ప్రజలు తరలివచ్చి అసెంబ్లీ ముట్టడి కోసం ప్రయత్నాలు చేస్తుంటే ప్రపంచ బ్యాంకు జీతగాడు చంద్రబాబు మోసగాడు అనే పెద్ద ఎత్తున నినాదాలతో అసెంబ్లీ ముట్టడి కొరకు ప్రజలు బయలుదేరితే బషీర్బాగ్ చౌరస్తాలో వేలాదిమంది ప్రజలను గుర్రాలతో తొక్కించి భాష ఆయిల్ తో ఉపయోగించి చివరికి కాల్పులు జరపడం కాల్పుల్లో విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ, ముగ్గురు పోలీస్ కాల్పుల్లో మరణించారు. వారి మరణం 25 సంవత్సరాలు గడుస్తున్న ప్రజల గుండెల్లో చిరకాలంగా నిలిచిపోయారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు తెల్లం రాజు, పూనేం మంగయ్య, కోడూరు జగన్, యనగంటి గణేష్, పూనెం లక్ష్మన్న, ఊకే బాబు, కల్తీ సుదర్శన్, సనప కిషంధర్ రావు తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండుగగా వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

## ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, సొసైటీ చైర్మన్ లక్కినేని

**టేకులపల్లి ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** గణపతి నవరాత్రి ఉత్సవాలు టేకులపల్లి మండలంలో కన్నుల పండుగగా ప్రారంభం అయ్యాయి. అందులో భాగంగా టేకులపల్లి క్రాస్ రోడ్డులో శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత భక్తి ప్రపత్తుల నడుమ మొదలయ్యాయి. వివిధ రంగులతో ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన మండపంలో గణనాథుని విగ్రహాన్ని ఉత్సవ కమిటీవారు ప్రతిష్టించారు. పురోహితులు మంతెన పవన్ కుమార చార్యులు సాంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు, బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేంద్రతో కలిసి ఈ ఉత్సవాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీకి చెందిన భక్తులు, ఇతరులు పాల్గొన్నారు.





# సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు నిజాలు తెలుసుకొని మాట్లాడాలి

- హైకోర్టు స్టే ఎవరికి అనుకూలంగా ఉందో తెలుసుకోండి
- బోనకల్ సిపిఎం పార్టీ కార్యదర్శి కిలారు సురేష్ ఆగడాలు అడ్డుకోండి
- తమ మధ్య వివాదాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నందినీలను లాగడం తగదు
- చొప్పకట్లపాలెం రైతులు నంజాల నాగేశ్వరరావు, నంజాల ఝాన్సీల స్పష్టీకరణ



**చింతకాని, నవభూమి ,ఆగస్టు 28:** భూ వివాదంలో నిజాలు తెలుసుకొని మాట్లాడాలని, హై కోర్టు స్టే ఉన్నప్పటికీ అసత్య ఆరోపనలు చేయడం తగదని బోనకల్లు మండలం చొప్పకపాలెం గ్రామానికి చెందిన నంజాల నాగేశ్వరరావు నంజా ల ఝాన్సీ లు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావుకు సూచించారు. గురువారం చింతకాని మండల కేంద్రంలో బోనకల్లు మండలం చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన నంజాల నాగేశ్వరరావు, ఝాన్సీలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....... చింతకాని మండలం నాగులవంచ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 287/ఆ 1,287/ ఆ2 నంబర్లలో మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నదని అవసరాల నిమిత్తం భూమిని మా గ్రామానికి చెందిన చలమల హరికిషన్ రావుకు అమ్మచూపామన్నారు. ఇది అదునుగా ప్రస్తుతం బోనకల్ మండలం సిపిఎం కార్యదర్శిగా ఉన్న కిలారి సురేష్ బయాన అగ్రిమెంట్ అని చెప్పి అగ్రిమెంట్ పేపర్లలో స్వాధీన అగ్రిమెంటు రాసుకున్నాడని, నిరక్షరాక్షులమైన మేము ఆ విషయం తెలుసుకోలేకపోయామన్నారు. విషయం తెలుసుకున్న మా కుటుంబ సభ్యులు భయానా పైసలు వడ్డీతో సహా చెల్లించి ఇస్తామని చెప్పినా కూడా జిల్లా కోర్టుకెళ్లి కరోనా సమయంలో డిక్రి తెచ్చుకున్నారనీ వాపోయారు. ఈ విషయం తెలుసుకున్న మేము సైతం గౌరవ తెలంగాణ హైకోర్టులో అతను తెచ్చుకున్న డిక్రీల అన్నింటిపై స్టే తెచ్చుకున్నామన్నారు. భూమి తమ ఆధీనంలోనే ఉందని కావాలని కిలారి సురేష్ అనే వ్యక్తి కొంతమంది అనుచరులతో పదే పదే అక్రమంగా నా భూమి లోకి ప్రవేశించి నన్ను నా కుటుంబ సభ్యులను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నాడని వారు వాపోయారు. గతంలో కూడా పలుమార్లు దౌర్జన్యానికి పాల్పడి కర్రలతో మాపై వారి అనుచరులతో దాడి చేపించిన చరిత్ర కిలారు సురేష్ దన్నారు. విషయం తెలుసుకోకుండా జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పోలీసులపై, తమపై, కాంగ్రెస్ నాయకులు పై అసత్య ఆరోపణలు చేయడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకొని మాట్లాడాలని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గతంలో నేను సిపిఎం సభ్యుడిని పార్టీ మారానని కక్షగట్టి బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్ అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఇది ఎంతవరకు న్యాయమని జిల్లా సిపిఎం నాయకులను ప్రశ్నించారు. బోనకల్ మండలంలో కిలార్ సురేష్ చేస్తున్న ఆగడాలను తెలుసుకొని వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అన్యాయంగా మా పొలాలను దక్కించుకోవాలని చూడడమే కాకుండా అభివృద్ధి ప్రదాత, పేదల సంక్షేమమే పరమాదిగా పనిచేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులపై ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అదేవిధంగా మా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు పై కూడా వారు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గ్రామాలు ప్రశాంతంగా ఉండి పాడిపంటలతో నిత్యం కళకళలాడాలని కోరుకునే భట్టి విక్రమార్కను విమర్శించే స్థాయి మీకుందా అంటూ నాగేశ్వరరావు ఝాన్సీలు ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు స్టే ఎవరికి అనుకూలంగా ఉందో తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సరికాదని నిజాలు తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. లితెలంగాణ హైకోర్టు నంజాల నాగేశ్వరావు కి అనుకూలంగా ఇచ్చిన స్టే ని దాచిపెట్టి కిలారు సురేష్ తనకు అనుకూలంగా ఉన్న జిల్లా కోర్టు ఆర్డర్ ని మాత్రమే చూపిస్తూ సిపిఎం జిల్లా నాయకత్వాన్ని తప్పు దారి పట్టిస్తున్నాడు. ఇకనైనా చైతన్య వంతమైన జిల్లా నాయకత్వం కిలారు సురేష్ మోసాన్ని గ్రహించాలని కోరుతున్నాం. కిలారి సురేష్ సిపిఎం మండల కార్యదర్శి పదవిని అడ్డుపెట్టుకొని గ్రామంలో కూడా పలు అరాచకాలకు అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. హైకోర్టు స్టేను ఉల్లంఘించి పదేపదే అక్రమాలకు దౌర్జన్యాలకు పాల్పడుతున్న కిలారి సురేష్ ను కాపాడేందుకు సిపిఎం పార్టీ నాయకత్వం ప్రయత్నించడం దారునమన్నారు. లిపరిస్థితి ఇలానే కొనసాగితే బోనకల్ మండల సిపిఎం ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నాం. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు నంజాల సుధాకర్, చందన తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరాను పెంచి, రైతులందరికీ వెంటనే అందించాలి

- సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్

**గుండాల ఆగస్టు 28 నవభూమి:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరాను పెంచి రైతులందరికీ యూరియా అందించాలని, కేంద్ర ప్రభుత్వం వివక్షను విడనాడాలని, రాష్ట్ర వ్యాప్తంగా బ్లాక్ మార్కెట్లో యూరియా అధిక ధరల అమ్మకాలను నివారించాలని కోరుతూ సిపిఐ పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం గుండాల మండలం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం పై వివక్ష చూపుతుందని, రాష్ట్రానికి ఇవ్వాల్సిన 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేస్తామని చెప్పి,కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసే చేతులు దులుపుకుందని వారు ఆరోపించారు. రాష్ట్రం లో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, చిన్న, సన్నకారు రైతులు యూరియా కోసం లైన్ లో నిలబడి ఎదురుచూపులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా ను కొంతమంది దళారులు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతున్నారని, వీరిపై చర్యలు చేపట్టాలి వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రానికి యూరియా పంపిణీ చేయాలని, రాష్ట్రంలో రైతులు ఇబ్బందిపడకుండా యూరియా అందించాలని వారు డిమాండ్ చేశారు.

జిల్లాలో మండలంలో వరి, పత్తి మిర్చి, మొక్కజొన్న, ఆకుకూరలు కూరగాయలు ఇతర పంటలు సాగు చేసుకుంటున్నా రైతులకు యూరియా సకాలంలో సరిపడా సరఫరా చేయలేకపోవడం వల్ల రైతులు నష్టాల బారిన పడే పరిస్థితి ఏర్పడిందని అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులకు



యూరియా అందకపోవడం వలన దిగుబడి సన్నగిల్లి భారీ స్థాయిలో నష్టం వచ్చి అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడిందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పంపించాల్సిన యూరియాని వెంటనే పంపించాలని లేకపోతే పెద్ద ఎత్తున రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జిల్లా మండల రైతాంగానికి సరిపడా యూరియాను సకాలంలో సరఫరా చేసి వారిని ఆదుకోవాలని ఎరువులు, పురుగుమందులు వ్యవసాయ పరికరాలు సబ్సిడీతో ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం నాయకులు బచ్చాల రామయ్య, మోడెం దాశరథి, సనప నర్సయ్య, ఇర్పా బుచ్చయ్య, ఎస్కే సమీర్, గడ్డం వంశి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్ తదితరులు పాల్గొన్నారు..

## పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి గణపతి విగ్రహాలు వాడాలి

### ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి యోగితావేణి




**అశ్వాపురం ఆగస్టు 28 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని పిఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ అశ్వాపురం నందు బుధవారం వినాయక చవితి సందర్భంగా యూత్ ఎకోక్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాలు తయారు చేయుటలో పోటీలు నిర్వహించనైనది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు యోగితావేణి ప్రసంగిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మట్టి గణపతిని తయారు చేసి పూజించాలని, రంగులు,ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇతర మెటీరియల్స్ తో చేసిన గణపతి విగ్రహాలు వాడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బయాలజీ టీచర్లు జ్యోతి, హనుమంతరావు పోటీలు నిర్వహించారు. విజేతలకు హెచ్ఎం శ్రీమతి యోగిత వేణి బహుమతులు అందించారు. విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాలను పంచారు.

## నవరాత్రి ఉత్సవాలతో సామాజిక సమానత్వం వెల్లివిరియాలి

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

### చవితి ఉత్సవాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**కొత్తగూడెం ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** వినాయక చవితి పర్వదినం సందర్భంగా గణేష్ టెంపుల్, శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను తిలకించారు. అనంతరం పట్టణ, పరిసర ప్రాంతాలు, గ్రామాల్లో ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఐ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## 3వ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బాధ్యతల స్వీకరణ



**స్వీకరణ కొత్తగూడెం ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు, కొత్తగూడెం మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ గా వనం వినయ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. రవికుమార్ నుండి బాధ్యతలు స్వీకరించారు.

# మిట్టగూడెంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఉత్సవాలు

- శ్రీశ్రీశ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి 24వ పంచమ రాత్రోత్సవములు
- విగ్రహ దాత నీరుకొండ కిరణ్ - రమా దంపతులు





**అశ్వాపురం ఆగస్టు 28 నవభూమి:** అశ్వాపురం మండలం మిట్టగూడెం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ విజయ విఘ్నేశ్వర 24వ పంచమి రాత్రోత్సవములు ఫ్రెండ్స్ యూత్ వినాయక కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. నీరుకొండ కిరణ్, రమా దంపతులచే భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాన్ని మిట్టగూడెం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ వినాయక కమిటీ సభ్యుల వారికి అందజేశారు. మొదటి రోజు పూజగ నీరుకొండ కిరణ్ దంపతులచే శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, వినాయకుడికి గజమాల, తులసి మాల వేసి లంబోదరుడికి ఇష్టమైన కుడుములు ఉండ్రాళ్ళు, వడపప్పు, పులిహోర, పాయసం నైవేద్యం భక్తులకు ప్రసాదం అందజేశారు. గ్రామ ప్రజలందరు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో పిల్లాపాపలతో పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరినారు. ఈ సందర్భంగా పురోహితులు భీమేశ్వర శర్మ మాట్లాడుతూ ఆది దంపతుల అయినా శివపార్వతుల ప్రథమ పుత్రుడిగా గణసేనావాహిని అధినేతగా ఆ స్వామిని కొలుస్తాం. ఆదౌ పూజ్యో గణాధిపః అని నోరారా కీర్తిస్తాం. ఎంతటి కార్యసిద్ధి అయినా తన ధ్యానం, ఆరాధనతో ప్రాప్తిస్తుంది. పరమానంద స్వరూప పరమాత్మ, అత్యంత మహామహిమాన్విత, ఓంకారరూపుడు, ప్రణవస్వరూపుడు, అంతటి ముఖదర్శనమే మనందరికీ శుభ, జ్ఞాన, మోక్షప్రదం. నిఖిల ప్రాణినాథుడైన తనను పూజిస్తే వృద్ధి, సమృద్ధి అని మహాకవి తెలిపారు. మహాగణాధిపతిని కొలుచు వారలకు కొంగు బంగారమే అని పెద్దలమాట. ఇక విఘ్నం అంటే అంత రాయం. ఎటువంటి అవాంతరాలనైనా తొలగించి, అడ్డంకులన్నింటినీ నివారించి, భక్తకోటిని పరిరక్షించే స్వామి కనుకనే ప్రతీ ఒక్కరికీ అండదండ. ఆ విఘ్నేశ్వరుని గురించి గణేశ, ముద్గల, బ్రహ్మ, బ్రహ్మాండ పురాణాలతో పాటు మరెన్నో కావ్యాలు సోదాహరణంగా విపులీకరిస్తున్నాయి. ఈ విధంగా పలుకు పలుకునా తేనెలందుకున్న వినాయక స్వామి అందరివాడు, సాటిలేని మేటి రేడు. ఎవరు ఎప్పుడు ఏ పని ఆరంభించినా గణాధ్యక్ష అర్చనతోనే. నీ మూర్తికే మొదటిప్రణామం అంటారందరూ. నీవు కొలువున్న మా మనసే నిరతమూ ఆనందధామమని నివేదిస్తుంటారు. ఊరూ వాడా వీధివీధినా రోజుల తరబడి పండగ సందడి. ఆసనం మీద ప్రతిమను ఉంచి, పాలవెల్లికి రూపుదిద్ది, పత్రితో సుందరంగా అలంకరించి, నలువైపులా పండ్లు అమర్చి, పిండివంటలెన్నింటినో సిద్ధపరచి, సమధిక ఉత్సాహంతో పరిపూర్ణ భక్తిప్రపత్తులతో పూజా కార్యక్రమాలు నిర్వర్తిస్తారని, అదేవిధంగా వినాయక చవితి రోజున చంద్రుడిని చూడటం అశుభం. ఇలా చూడడం వలన నీలాపనిందలకు గురి కావాల్సి ఉంటుంది. అయితే ఒకవేళ పొరపాటున చవితి రోజున చంద్రుడ్ని చూస్తే వినాయక వ్రత కథను చదివి.. అక్షతలను తీసుకుని తలపై వేసుకోవడం ద్వారా చంద్ర దర్శన దోషం నుండి విముక్తి పొందవచ్చు. అంతేకాదు సింహః ప్రసేన మవధీత్, సింహోరీ జాంబవంతాహతః, సుకుమారక మారోధీ, స్తవహ్యేశ స్యమంతకః అనే మంత్రాన్ని చదవడం ద్వారా చంద్ర దోషం నుంచి విముక్తి పొందొచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీరుకొండ కిరణ్ – రమా దంపతులు, వినాయక కమిటీ సభ్యులు గజ్జల పరమానందరెడ్డి, గజ్జల దేవేందర్ రెడ్డి, గరికపాటి అంజన్ రావు నీరుకొండ బాబ్జి, ఐతం సత్యనారాయణ,వాసిరెడ్డి నవీన్, బాలచందర్, బన్ను, మేకల రాంబాబు, మేకల మల్లయ్య, కొండూరు ధనయ్య, ధర్మేందర్, వంగరాజు సాయి, ఫ్రెండ్స్ యూత్ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఎంఆర్‌పి ధరకే యూరియాను విక్రయించాలి

- సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఊకె నారాయణ



**అన్నపురెడ్డిపల్లి ఆగస్టు 28 నవభూమి:** యురియాను ఎం ఆర్ పి ధరకే విక్రయించాలని, లేదంటే చర్యలు తప్పవని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఊకె నారాయణ డిమాండ్ చేశారు. మండల వ్యవసాయ అధికారులు ఏఓ, ఏఈఓ కార్యాలయంలో యూరియా ఎరువుల దుకాణా యజమానులతో చర్చించి ఖచ్చితంగా ఎమ్మా ర్పీకే యూరియా విక్రయించాలని, ఎరువుల దుకాణాల్లో తమ సిబ్బందిని ఉంచి అమ్మకాలు జరపాలని, రైతు సేవా కేంద్రాల్లోనే యూరియా అందేస్తే ఎమ్మార్పీకే కొనుగోలుకు చేయవచ్చని రైతులు పేర్కొంటున్నారు. మండలంలో పురుగులమందు షాపుల్లో యూరియా, డీఏపీ ఎరువుల ధరలు వ్యాపారుల దెబ్బకు మండుతున్నాయి. కొన్నిచోట్ల రైతులకు అందుబాటులో ఉండటం లేదు. యూరియా బస్తా 266 చొప్పున అమ్మాల్సి ఉండగా బహిరంగ మార్కెట్లో 350 నుంచి 375 వరకు వసూలు చేస్తున్నారు. డీఏపీ బస్తా 1,350 రూపాయాలు కాగా 1,550 తీసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. సహకార, రైతు సేవా కేంద్రాల్లో యూరియా నిల్వలు ఉండటం లేదు. యూరియా పక్కదారి పడుతున్నా చర్యలు తీసుకోడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండల వ్యాప్తంగా యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తున్నది గ్రామాల్లో రైతులంతా పనులు మాని గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తున్నది యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తున్నది. గ్రామాల్లో రైతులంతా పనులు మాని గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తున్నది. కుటుంబమంతా క్యూలో నిల్చున్నా యూరియా దొరుకుతుందా లేదా అనేది తెలియని పరిస్థితి నెలకొంది కొన్నిచోట్ల చెప్పులు, మరికొన్ని చోట్ల పాస్‌పుస్తకాలు, ఇతర వస్తువులు లైన్‌లో పెట్టి, తమవంతు రాగానే యూరియా తీసుకెళ్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో సగం మందికి కూడా యూరియా అందకపోతుండటంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమను నిండా ముంచాయని రైతులు మండిపడుతున్నారు. ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటూ తమ గోసను పట్టించుకోవడం లేదని సీపీఐ పార్టీ ప్రజల తరుపున నిరంతరం కృషి చేస్తుందని సీపీఐ పార్టీ మండల కార్యదర్శి ఊకె నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, ఆకు కూరలు, కూరగాలు, ఇతర పంటలు సాగు చేసుకుంటున్న రైతులకు యూరియా సకాలంలో సరిపడి సరఫరా చేయకపోవడం వల్ల రైతులు నష్టాలభారిన పడే పరిస్థితులు ఏర్పడ్డాయి. అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులకు యూరియా అందకపోవడంతో దిగుబడి సన్నగిల్లి భారీ స్థాయిలో నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర రైతాంగాకి సరిపడ 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 5.32లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసి చేతులు దులుపుకుంది. దీంతో రాష్ట్రంలో యూరియా కొరత ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో రైతన్నలు ఆందోళనలకు గురి అవుతున్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జిల్లా, మండల రైతాంగానికి సరిపడ డిమాండ్కు అనుగుణంగా యూరియా సకాలంలో సరఫరి చేసి రైతులను అదుకోవాలని, యూరియా పంపిణీలో అవినీతి, పైరవీలు, దళారీ వ్యవస్తను అదుపుచేసి ప్రతీ రైతుకు యూరియా అందించాలని, అదేవిదంగా పూర్తి సబ్సిడీతో ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పరికరాలు అందించాలని ఎఐకెఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు మండల తహశీల్దార్లకు వినతిపత్రం సీపీఐ మండల కార్యదర్శి ఊకె నారాయణ సీపీఐ పార్టీ కార్యకర్తలు వినూత్న ప్రదర్శనతో అందచేశారు. ఈ యొక్క వినతిపత్రాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదించి యూరియా కొరత సమస్యను సకాలం నివారించాలని రైతులుకు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## తల్లాడ గ్రామంలో ఆకలి పోరాటంలో ఒక ఓనరం





**తల్లాడ, నవభూమి,ఆగష్టు 28:** తల్లాడ గ్రామంలో అసలే వర్షం తినడానికి ఇంట్లో నుండి ఎవరు బయటికి రా రాయే ఈ ఆకలి మంటని తట్టుకోవటం ఎలా అని ఒక ఓనరం కొబ్బరి చెట్టు ఎక్కి కొబ్బరి బొండా కోసుకొని ఈ విధంగా వలసి తన గోటి తోటి ఆ కొబ్బరినీరు తాగి కొబ్బరి తిని తన ఆకలని తీర్చుకున్న దృశ్యం. జీవన పోరాటంలో ప్రతి జీవికి మనుగడకుకోసం అవసరమయ్యే ఆకలి దృశ్యం నవ భూమి రిపోర్టర్ గురిజాల నారాయణరావు. తల్లాడ

## అత్యధిక కేసుల పరిష్కారానికి కృషి చేయండి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్




**కొత్తగూడెం ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** సెప్టెంబర్ 13వ తారీకున జరగనున్న జాతీయ లోక్అదాలత్ ను విజయవంతం చేయాలని గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మీటింగ్ హాలులో కోర్ట్ కానిస్టేబుల్స్ లతో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అన్నారు. రాజీకాదగిన పెండింగ్ క్రిమినల్ కేసులు, ఇ -పిటి కేసుల వివరాలను ఠాణాల వారిగ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సారి జరిగే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించడం ద్వారా జిల్లాను ఉన్నత స్థానంలో తీసుకురావడం కోసం పోలీస్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. రాజమల్లు,లైజన్ ఆఫీసర్ ఘని, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ ఇంటర్వ్యూలు వాయిదా

**అశ్వారావుపేట టౌన్ ఆగస్టు 28 నవభూమి:** అశ్వరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు (1),ఇంగ్లీషు(1), ఎకనామిక్స్(1), హిస్టరీ(1) పోస్టులకు ఈనెల 29న జరగవలసిన ఇంటర్వ్యూలు భారీ వర్షాల కారణంగా వాయిదా పడినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.ఎన్. గోపి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హత గల అభ్యర్థులు సెప్టెంబర్ 1 అనగా సోమవారం వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు పొడిగించినట్లు వివరించారు. అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా తో సర్టిఫికెట్స్ జిరాక్స్ జతచేసిన అప్లికేషన్ సెప్టెంబర్ ఒకటి సాయంత్రం నాలుగు గంటల లోపు జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సత్తుపల్లి నందు సమర్పించవలసినదిగా కోరారు. ఇంటర్వ్యూ సంబంధిత వివరాలను అప్లై చేసుకున్న అభ్యర్థులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరాను పెంచి, రైతులందరికీ వెంటనే అందించాలి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు డిమాండ్





**అశ్వాపురం ఆగస్టు 28 నవభూమి:** అశ్వాపురం మండలం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరాను పెంచి రైతులందరికీ యూరియా అందించాలని, కేంద్ర ప్రభుత్వం వివక్షను విడనాడాలని, రాష్ట్రవ్యాప్తంగా బ్లాక్ మార్కెట్లో యూరియా అధిక ధరల అమ్మకాలను నివారించాలని కోరుతూ సిపిఐ పార్టీ ,రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం అశ్వాపురం మండలం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం పై వివక్ష చూపుతుందని, రాష్ట్రానికి ఇవ్వాల్సిన 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేస్తామని చెప్పి,కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసే చేతులు దులుపుకుందని వారు ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని,చిన్న,సన్నకారు రైతులు యూరియా కోసం లైన్ లో నిలబడి ఎదురుచూపులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా ను కొంతమంది దళారులు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతున్నారని, వీరిపై చర్యలు చేపట్టాలి వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రానికి యూరియా పంపిణీ చేయాలని, రాష్ట్రంలో రైతులు ఇబ్బందిపడకుండా యూరియా అందించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో మండలంలో వరి, పత్తి మిర్చి, మొక్కజొన్న, ఆకుకూరలు కూరగాయలు ఇతర పంటలు సాగు చేసుకుంటున్నా రైతులకు యూరియా సకాలంలో సరిపడా సరఫరా చేయలేకపోవడం వల్ల రైతులు నష్టాల బారిన పడే పరిస్థితి ఏర్పడిందని అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులకు యూరియా అందకపోవడం వలన దిగుబడి సన్నగిల్లి భారీ స్థాయిలో నష్టం వచ్చి అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడిందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పంపించాల్సిన యూరియాని వెంటనే పంపించాలని లేకపోతే పెద్ద ఎత్తున రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జిల్లా మండల రైతాంగానికి సరిపడా యూరియాను సకాలంలో సరఫరా చేసి వారిని ఆదుకోవాలని ఎరువులు, పురుగుమందులు వ్యవసాయ పరికరాలు సబ్సిడీతో ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కమటం సురేష్, సిపిఐ మండలం కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయపూడి రాజేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు, మేలపుర సురేందర్ రెడ్డి, కొండపర్తి ప్రసాద్,తెల్లం వెంకటరమణ, దంతాల జగదీష్, కమటం వీరన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, మోతుకూరి బాబురావు, ఎడెల్లి కమలాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిబోయిన వెంకన్న, కొమ్ము రాజు,ముత్తబోయిన వెంకటేశ్వర్లు, కంగాల లక్ష్మయ్య, కనితం ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు,

## వర్తక, వ్యాపార, వాణిజ్య వర్గాలు ప్రతిష్టించిన గణేషునికి పూజలు

- అయోధ్య రామయ్య సన్నిధిలో కొలువైన విఘ్నేశ్వరుడు
- ముఖ్య అతిథిగా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య
- ఎస్ కే టి గ్రూప్ చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరరావు, అశ్వాపురం ఎస్ఐ నాగేశ్వరరావు







**అశ్వాపురం ఆగస్టు 28 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్ ఎస్బిఐ బ్యాంక్ వద్ద ఉన్న కందల కృష్ణార్జున కాంప్లెక్స్ ముందు గత 25 సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సారి నిర్వాహకులు విభిన్నంగా అలోచించారు. దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు సంవత్సరాలనుండి ఎదురు చూసిన అయోధ్య సమస్య సుప్రీం కోర్టు ద్వారా పరిస్కరించబడి అయోధ్యలో మందిర నిర్మాణం పూర్తి అయి రాముణ్ణి ప్రతిష్టించుకొని దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలు అయోధ్యకు వెళ్లి శ్రీ రాముని దర్శించుకొని పునీతులయ్యారు. అక్కడకు వెళ్లలేని భక్తులు అశ్వాపురం మండలం లో ఎవరైనా ఉంటే ఆ అయోధ్య మందిరాన్ని అశ్వాపురం లో చూపించే ప్రయత్నం చేసారు. అయోధ్య మందిరంలో కొలువై ఉన్న జగదేక వీరుడు శ్రీ రాముడు ని ఇక్కడ చూడవచ్చు. ఆ మందిరం నమూనాలో అశ్వాపురంలో లంభోదరుడు, శ్రీ వినాయకుడు కొలువై ఉన్నాడు. అశ్వాపురం లో కొలువైన అయోధ్య వినాయకుడిని అశ్వాపురం మండల ప్రజలందరూ దర్శించుకొని ఆ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు. అయోధ్య విఘ్నేశ్వరుడికి కొబ్బరి కాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేసిన డిసిసిబి డైరెక్టర్ తుల్లూరి బ్రమ్మయ్య, ఎస్ కే టి గ్రూప్ చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరరావు, అశ్వాపురం ఎస్ ఐ నాగేశ్వర రావు, కందుల కృష్ణార్జున రావు, ముత్తినేని వాసు, అనంతనేని సురేష్, కొండలరావు, బచ్చు స్వరాజ్యరావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వాపురం మండల ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని వ్యాపారులకు రైతులకు అత్యధికముగా లాభాలు రావాలని ఆ దేవదేవుడు విగ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు సేవించాలని కోరినారు అయోధ్య రాముని సన్నిధిలో కొలువై ఉన్న విఘ్నేశ్వరుడు వద్ద మొదటి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కందుల కృష్ణార్జున్ రావు, దుర్గ భవాని దంపతులు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు బ్రహ్మయ్య, కందుల కృష్ణార్జున రావు, ముత్తినేని వాసు, దోసపాటి వెంకటేశ్వరరావు దోసపాటి పిచ్చేశ్వరరావు, రాయల భాస్కరరావు, బచ్చుస్వరాజ్ రావు, అయోధ్య రామయ్య, రేపాక సత్యనారాయణ, సందీప్ అనంత నేను సురేష్, ప్రసన్న రెడ్డి, నక్కన బోయిన పాపారావు, టిడిపి వాసు, కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## పాలిగాన్ మిల్లింగ్ మెషిన్‌ను ప్రారంభించిన డైరెక్టర్ సత్యనారాయణరావు




**కొత్తగూడెం ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** సింగరేణి కార్పొరేట్ మెయిన్ వర్క్ షాప్ లో ఏర్పాటు చేసిన అత్యాధునిక సిఎన్‌సి పాలిగాన్ మిల్లింగ్ మెషిన్ ను గురువారం సింగరేణి డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న సిఎన్‌సి పాలిగాన్ మిల్లింగ్ మెషిన్ ను ప్రారంభించుకోవటం చాలా సంతోషకరం అని, ఈ యంత్రం అత్యంత వేగం,కాచ్చితత్వంతో కూడిన మెషినింగ్ పరిష్కారాలను అందించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది అని, ఈ ఆధునిక యంత్రం సహాయంతో హెక్సగాన్, స్క్వేర్ ఇతర పాలిగాన్ ఆకారాలు రెండవ దశ ఆపరేషన్ల అవసరం లేకుండానే తయారు చేయవచ్చు అని తెలిపారు.

## డైరెక్టర్ సత్యనారాయణరావు, జిఎం సుభానిలకు ఆత్మీయ సన్మానం



**కొత్తగూడెం ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** ఈ నెల 31 వ తేదీన పదవీ విరమణ పొందుతున్న సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈఎం) డి.సత్యనారాయణ రావు జిఎం(సిడిఎన్) ఎస్‌డి.ఎం.సుభాని లకు గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో సిపిపి డిపార్ట్మెంట్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్(పిపి) పా కే.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈఎం) డి.సత్యనారాయణ రావు, జిఎం(సిడిఎన్) ఎస్‌డి.ఎం.సుభాని కి సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

## చుంచుపల్లి మండల ప్రెస్ క్లబ్ ఏర్పాటు



**కొత్తగూడెం ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా గుణ సురేష్ (ఆంధ్రజ్యోతి), కార్యదర్శిగా సాంసన్ రాజు, ట్రెజరర్ అరుణ్ (నమస్తే తెలంగాణ), సహాయ కార్యదర్శి1 స్వామి (మన తెలంగాణ), సహాయ కార్యదర్శి 2 కిరణ్ కుమార్ (ఆంధ్రప్రభ), గౌరవ అధ్యక్షులుగా సీనియర్ పాత్రికేయులు వాహబ్ (నవభూమి), రాము (సాక్షి), గౌరవ సలహాదారులుగా డివి (నవతెలంగాణ), శంకర్ (వార్త), ప్రభాకర్ రెడ్డి, శివ శంకర్ (దిశ), అశోక్ (ప్రజా జ్యోతి), అఫ్జల్ (తెలంగాణ వాణి), క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా రాజేందర్ (వెలుగు), శివమూర్తి (మనం), హరి (ప్రజాతంత్ర), ప్రసాద్ (మెట్రో), జాన్సన్ దేవిడ్ బాబు (సూర్య) లను ఎన్నుకోవడం జరిగింది.

# రూ.4 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పాయం ప్రారంభోత్సవం

- ఎమ్మెల్యేకు పూలమాలతో ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు





**అశ్వాపురం ఆగస్టు 28 నవభూమి:** అశ్వాపురం మండలంలోని పలు గ్రామపంచాయతీలో సుమారుగా నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన తురుమల గూడెం గ్రామ పంచాయతీ లో రూ.30 లక్షలతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులు శంకుస్థాపన, ఆనందపురంలో రూ.9.10 లక్షల విలువైన సిసి రోడ్డు ప్రారంభం, మల్లెల మడుగులో రూ.16 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభం, రామచంద్రపురంలో 20 లక్షల విలువైన సిసి రోడ్లు, 20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవన్, 135 లక్షలతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జి, అప్రోచ్ రోడ్డు ప్రారంభం, సత్యనారాయణపురం లో 20 లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంక్ పనులు శంకుస్థాపన అనంతరం అదే గ్రామపంచాయతీ పరిధిలో 1కోటి 35 లక్షలతో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులు పరిశీలన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మనిధర్, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, డిఈ వెంకటేశ్వరరావు, సిడిపిఓ రేవతి, ఐటీడీఏ ఏఈ వెంకటేశ్వరరావు, ప్రభుత్వ అధికారులు, పిఎసిఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు ఓరుగంటి రమేష్, గాదే కేశవ రెడ్డి, బురెడ్డి వెంకట్ రెడ్డి, గొల్లపల్లి నరేష్ కుమార్, తెల్లం వీరభద్రం, వంక సత్యనారాయణ, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు వృధా కాలేదు

- చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు




**అశ్వాపురం ఆగస్టు 28 నవభూమి:** అశ్వాపురం మండలం, ప్రపంచ బ్యాంకు ఆర్థిక విధానాలను అవలంబించొద్దని, కరెంటు చార్జీలను పెంచొద్దని రెండువేల సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతాంగం చేసిన మహత్తర పోరాటం వల్ల నేడు కరెంటు చార్జీలు ఇంకా సామాన్యులకు అందుబాటులో ఉండటానికి కారణమని దాంట్లో అమరులైనటువంటి రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి లా త్యాగం వృధా కాలేదని, వారిని స్మరించుకుంటూ నేడు సిపిఐ అశ్వాపురం మండలం కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రైతులు వ్యవసాయం చేసుకోవడానికి కరెంటు లేకపోవడం, కరెంటు చార్జీలు కూడా పెంచడానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రయత్నం చేస్తే నాడు కమ్యూనిస్టు పార్టీలు ఇచ్చిన పిలుపునిందుకొని చలో హైదరాబాద్ కి వేలాది మంది రైతులు రాగ దానిని తట్టుకోలేని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరసనకారులపై గుర్రాలతో తొక్కించి పోలీసులతో కాల్పులు జరిపించాడని ఆ కాల్పుల్లో బాలకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, మరణించడం చాలా బాధాకరమని ఇప్పటికైనా ఈ ప్రభుత్వాలు వారి అమృత్వాన్ని గుర్తించి వాళ్ళ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రైతులకు అందుబాటులో ఉన్నది అని అంటే అది నాడు కమ్యూనిస్టు చేసిన పోరాటం వల్లేనని, కమ్యూనిస్టులు ఏం చేశారు అని అడిగే వాళ్లకు ఇదే ఒక సమాధానమని, అమరవీరులు చూపినటువంటి పోరాట స్ఫూర్తిని తీసుకొని రానున్న రోజుల్లో మరిన్ని పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయపూడి రాజేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు, మేలపుర సురేందర్ రెడ్డి, కొండపర్తి ప్రసాద్, దంతాల జగదీష్, తెల్లం వెంకటరమణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్ సాయి, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డి బోయిన వెంకన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కెనపల్లి నాగేంద్రబాబు, కమటం వీరన్న, ఎడెల్లి కమలాకర్, మోతికూరి బాబురావు, కొమ్ము రాజు, కంగాల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పగిడేరు వాగును పరిశీలించిన సిపి



**ఖమ్మం క్రైం, నవభూమి, ఆగస్టు 28:** కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానికులకు సూచించారు. నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని ఆన్నారు. ఎవరు కూడా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. మరో రెండు రోజులు ఇదే పరిస్థితులు వుండే అవకాశం ఉందని వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం ఆందిచాలని సూచించారు. ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. అదేవిదంగా ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# కాకర్లలో ప్రారంభం కానున్న ప్రీ ప్రైమరీ పాఠశాల

## ఆయా,ఉపాధ్యాయ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం



**జూలురుపాడు, ఆగస్ట్ 28 (నవభూమి ప్రతినిధి):**–మండల పరిధిలోని కాకర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యా బోధన ప్రారంభిస్తున్నట్లు మండల విద్యా శాఖాధికారి బాణోత్ జుంకీ లాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకుగాను బోధన,బోధనేతర సిబ్బంది నియామకానికి సంబంధించి ఉపాధ్యాయ,ఆయా ఉద్యోగాల కోసం మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. టీచర్ ఉద్యోగానికి ఇంటర్ మీడియట్ ఉత్తీర్ణత, ఆయా పోస్ట్ కోసం 7వ తరగతి ఉత్తీర్ణులై వయస్సు 18 నుంచి 44 సంవత్సరములు కలిగిన స్థానికులు అర్హులు.సంవత్సరంలో పది నెలలకు మాత్రమే పారితోషకం చెల్లించ బడును.పూర్తి తాత్కాలిక పద్ధతిన నియామకం జరుపబడును. స్థానికతను మొదట గ్రామ,మండల,జిల్లా స్థాయి గా పరిగణించ బడును. ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు ఈ నెల 30వ,తేదీన సాయంత్రం 4 గంటలలోపు సంబంధిత ధ్రువ పత్రములతో దరఖాస్తులు సమర్పించుటకు అవకాశము కలదని ఎం ఈ ఓ తెలియ జేశారు.

# గ్రామ పంచాయతీలలో ఓటర్ల జాబితా ముసాయిదా ప్రదర్శన



**జూలురుపాడు, ఆగస్ట్ 28 (నవభూమి ప్రతినిధి):**–రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో యంత్రాంగం సన్నద్ధమైంది.దానిలో బాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు గురువారం మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలలో ఓటర్ల మరియు పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా ప్రదర్శించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి మాట్లాడుతూ ఓటర్ల జాబితా,పోలింగ్ స్టేషన్ లపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా ఈనెల ఆగస్టు 30 లోపు సదరు గ్రామపంచాయతీలలో పిర్యాదు చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.రెండు రోజులలో సమస్యలు పరిష్కరించి సెప్టెంబర్ 2వ తేదీన తుది జాబితా ప్రదర్శించనున్నట్టు తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితా ప్రదర్శినను మండల పంచాయతి అధికారి తులసీ రాం పర్యవేక్షించారు.

# వర్షాలకు ముందస్తు చర్యలు చేపట్టిన మండలధికారులు



**తల్లాడ, నవభూమి, ఆగష్టు 28:** తల్లాడ మండలం గొల్లగూడెం తల్లాడ మధ్యలో ఉన్న జూబంధ వాగు వరద ఉధృతంగా ప్రవహిస్తుండగా గ్రామ కార్యదర్శి ముందస్తు చర్యలు చేపట్టడం జరిగింది. దీనిలో భాగంగా తల్లాడ ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎస్సై వెంకటకృష్ణ చర్యలు చేపడుతున్నారు. ఉధృతి తగ్గేంతవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా పొలాల్లో మోటర్లు. కరెంటు స్తంభాల దగ్గర అప్రమత్తంగా వ్యవహరించాలని వారు ప్రజల విజ్ఞప్తి చేశారు.

# పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు సురవరం

- నైతిక విలువలకు కట్టుబడిన మహోన్నత వ్యక్తి సురవరం
- 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించాలని పోరాడిన వ్యక్తి సూరవరం




**కొత్తగూడెం ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు, గొప్ప కమ్యూనిస్టు యోధుడు, ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ మంచి కమ్యూనిస్టుగా ఉత్తమ పార్లమెంటేరియన్ గా పనిచేసిన ఆయన తన తుది శ్వాస వరకు ప్రజల తరపున పోరాడారన్నారు. విద్యార్థి రాజకీయాలనుండి తన ప్రస్థానాన్ని ప్రారంభించి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా విద్యార్థుల యువజనుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడంతో పాటుగా భారత కమ్యూనిస్టు పార్టీ లో పనిచేస్తూ అత్యున్నత స్థాయిలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా రెండుసార్లు ఎన్నికై రైతుల కార్మికుల పేద మధ్య తరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం దేశం మొత్తంగా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించే విధంగా కార్యాచరణ రూపొందించి అమలు చేసిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అనీ, రెండు పర్యాయాలు నల్గొండ పార్లమెంటు సభ్యుడుగా అత్యధిక మెజారిటీతో ఎన్నికై పార్లమెంటులో ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పాలకులను ధైర్యంగా నిలదీసిన ధీరుడు సురవరం అని, విలువలకు నిజాయితీకి కట్టుబడి ఉత్తమ కమ్యూనిస్టుగా తన తుది శ్వాస వరకు పోరాడిన గొప్ప కమ్యూనిస్టు సురవరం సుధాకర్ రెడ్డి. దేశంలో ధనిక పేద తేడాలు లేని దోపిడీలు లేని అసమానతలు లేని సమ సమాజాన్ని నిర్మించడం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించండి సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలని పోరాటాల్లో పాల్గొని అనేక అక్రమ కేసులు, జైళ్లు, నిర్భంధాలు ఎదుర్కొని ధైర్యంగా పోరాడిన దీరుడు సురవరం సుధాకర్ రెడ్డి,తన ఆశయమైన మార్క్సిజం లేనినిజం వెలుగులో భారత దేశంలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే వరకు అన్ని వర్గాల ప్రజల పోరాటాలలో పాల్గొనడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని అజిత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, జిల్లా సమితి సభ్యులు కల్పన, దీవెన, స్వప్న, స్రవంతి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగాన్ని వృధాకానివ్వం

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా బషీర్ బాగ్ డే



**కొత్తగూడెం ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగాన్ని వృధాకానివ్వబోమని, వారి పోరాట స్పూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడతామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా స్పష్టం చేశారు. పేద, మధ్యతరగని వర్గాలు, రైతులకు భారంగా మారిన విద్యుత్ చార్జీల పెంపును ఉపసంవరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలు చేపట్టిన చేలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా బషీర్ బాగ్ లో అప్పటి ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో అమరులైన బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డిలను స్మరిస్తూ వారి చిత్రపతం వద్ద గురువారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ లో వాళులర్పిచారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ పాతికేళ్ల క్రితం జరిగిన విద్యుత్ పోరాటం చరిత్రాత్మకమని, కమ్యూనిస్టు కార్యకర్తవు పోరాట స్ఫూర్తిని మరింత పెంచిందన్నారు. పేదలకోసం ప్రాణాలనుసైతం ఫణంగా పెట్టేది కమ్యూనిస్టులేనని బషీర్ బాగ్ పోరాటం చాటిచెప్పిందన్నారు. విద్యుత్ అమరవీరుల త్యాగం, నాటి పోరాటంతోనే ఉచిత విద్యుత్ పథకానికి అంకురార్పణ జరిగిందని గుర్తుచేశారు. విద్యుత్ పోరాట అమరవీరుల స్పూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులపై తిరగబడాలని, ప్రజలను చైన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మహిళాసమాఖ్య పట్టణ కార్యదర్శి ఎస్ కె షాహీన్, పట్టణ నాయకులు గుత్తుల శ్రీనివాస్, ప్రజానాట్య మండలి నాయకులూ జోగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అదనపు ఆదాయం పెంచేలా మోడల్ డెమో ఫామ్

- కలెక్టర్ జితేష్ వి.పాటిల్





**బూర్గంపాడు ఆగస్టు 28 నవభూమి:**జిల్లాలో ప్రజలకు అదనపు ఆదాయం, ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్ ను రూపొందించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర గ్రామ పంచాయతీ పరిధిలోని కెనాల్ పక్కన ఉన్న నీటిపారుదల శాఖ భూమిలో నూతనంగా ఏర్పాటు చేయు మోడల్ డెమో ఫామ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ డెమో ఫామ్ ను ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనే దానిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ డెమో ఫామ్ లో కూరగాయల సాగు, మట్టితో ఇటుకల తయారీ యూనిట్, వెదురు, వాక్కాయ కంచె, క్వాయిల్ యూనిట్ షెడ్, సోలార్ డ్రైవర్ ఏర్పాటు చేయడంతో పాటు మునగ చెట్లు పెంచే విధంగా ప్రణాళికలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ మోడల్ డెమో ఫామ్ ద్వారా రైతులకు మాత్రమే కాకుండా మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు కలగడం, సరికొత్త వ్యవసాయ పద్ధతులు పరిచయం కావడం ద్వారా అదనపు ఆదాయ వనరులు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి ఎన్ ప్రసాద్,ఆర్ ఐ నరసింహారావు, ఎస్సారెల్పి ఏఈ సందీప్, ఎంపీఓ బాలయ్య, ఏపీఓ విజయలక్ష్మి, ఏపీఎం హేమంతిని, పంచాయతీ సెక్రెటరీ భవాని, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## భారీవర్షాల నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...తాసిల్దార్



ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు 28 : మండలంలో రెండురోజుల నుంచి కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో మండల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ మన్నె ఉషాశారద సూచించారు.బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు వాగులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తూ ఉండటంతో ప్రజలు ఎవరు కూడా చేపల వేటకువెళ్లొద్దని అన్నారు.గురువారం రాత్రి కూడా మండలంలో భారీగా వర్షం కురిసే అవకాశంఉందని వాతావరణశాఖ హెచ్చ రికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఇళ్లలో నుండి బయటకు రావొద్దని,చేపల వేటకు వెళ్ళ వద్దని,కరెంట్ తీగలకు దూరంగా ఉండా లని,పిడుగులు పడే అవకాశం ఉన్నదని, కాలవలు వాగులు దాటే ప్రయత్నం చేయ వద్దన్నారు.ఏదైనా అత్యవసర పరిస్థితిలో రెవిన్యూ సిబ్బందికి మరియు పోలీస్ సిబ్బంది కి తెలియ తాసిల్దార్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం ఆర్ఐల సెల్ నెం : 9490372279,79890 70383, జూనియర్ అసిస్టెంట్లు బాబా 91 96185 37651,జానీ 9948895548,వెంకటేశ్వ రరావు 9000326702,శేషం 9197058 82872 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

## పెద్దమ్మ తల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ టౌన్ ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో గురువారం పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి,మంత్రపుష్పం, నివేదనతదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్.రజినీకుమారి, దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు, చెవుగాని పాపారావు, దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర లారీ ప్రమాదంలో ఎర్రుపాలెం వాసి మృతి



ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు 28: మండల కేంద్రం ఎర్రుపాలెం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ షేక్ మౌలాలి(38) మహారాష్ట్రలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.మౌలాలి లారీ డ్రైవర్ గా పనిచేస్తూ డ్యూటీలో భాగంగా లారీలోడు తో మహారాష్ట్ర వెళ్లాడు.అక్కడ మౌలాలి నడిపే లారీ మరో లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో మౌలాలి సంఘటన స్థలంలో లారీ క్యాబిన్ లోనే చిక్కుకొని మృతి చెందాడు.మృతదేహాన్ని అక్కడి స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకొని పోస్ట్ మార్టంకు తరలించి ఎర్రుపాలెం నుండి వెళ్లిన మౌలాలి బంధువులకు అప్పగించి నట్లు తెలిసింది.మృతదేహాన్ని శుక్రవారం ఉదయానికిఎర్రుపాలెంతీసుకురానున్నారు.ఈ సంఘటనతో ఎర్రుపాలెం గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.

# పండుగలు ఐక్యమత్యానికి వేదికగా నిలవాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా
- మధురబస్తిలో గణేష్ మహాఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నేత





**కొత్తగూడెం ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** పండుగలు, ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతకు, సోదరబాబాన్ని పెంపొందించేందుకు వేదిక కావాలిని సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ ఎ.కె. సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోనిల 30వ వార్డు, మధురబస్తిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ గురువారం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమన్నారు. కులమతాలకతీతంగా అన్ని పండుగలు కలిసిమెలిసి నిర్వహించుకోవడం మన ప్రాంతంలోనే కాకుండా యావత్ భారతదేశంలో జరుపుకోవడం ఐక్యతకు నిదర్శనమన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించడమేకాకుండా పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టడం, అందరిని ఏకతాటిపైకి తీసుకురావడం అభినందనీయమని, ఈ ఆనవాయితీను భవిష్యత్తులోనూ కొనసాగించి ప్రజల్లో ఐక్యతను పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కందుల భాస్కర్, 30వ వార్డు మాజీ కౌన్సిలర్ నేరెళ్ళ సమైఖ్య, నాయకులు పిడుగు శ్రీనివాస్, పీక కృష్ణ, మంచినీళ్లు విజయ్, సుధాకర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు

- గుండాల సిఐ రవీందర్
- 24/7 అందుబాటులో మండల పోలీస్ యంత్రాంగం



**గుండాల ఆగస్టు 28 నవభూమి:** గుండాల సిఐ రవీందర్, ఇరిగేషన్ ఏఈ పృథ్వీ తో కలిసి కొడవటంచ వద్ద గల ఏడు మెలికల వాగును సందర్శించడం జరిగింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎవరు కూడా బయటికి రాకూడదని గుండాల సిఐ రవీందర్ అన్నారు. పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే,స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని, అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.మండల ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్లకుండా తగు భద్రత చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జలాశయాలు, చెరువులు, వాగుల, ప్రాజెక్టుల వద్దకు మత్స్యకారులు, ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి,వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను గానీ చేతులతో తాకవద్దు. చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు.విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదు. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్ అండ్ బి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్లపై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహిస్తున్న నదులు, వాగులు, రోడ్లపై వస్తున్న వరద నీటి వద్దకు ఎవరు వెళ్లకుండా బారికే డ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి. వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని సూచించారు.

# బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల స్ఫూర్తి

- ప్రజా ఉద్యమాలు నిర్వహించాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య



**ములకలపల్లి ఆగస్టు 28 నవభూమి:** బాషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల ఉద్యమ స్ఫూర్తి తో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన బాషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల వర్ధంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యుత్ సంస్కరణలకు, ప్రపంచ బ్యాంకు విధానాలకు వ్యతిరేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2000 సంవత్సరంలో బాషీర్ బాగ్ విద్యుత్ పోరాటం లో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బాష్ప వాయువు, నీటి ఫిరంగులు, తూపాకీ తూటాలకు సత్తెనపల్లి రామకృష్ణ, విష్టు వర్ధన్ రెడ్డి, బాలస్వామి అమరులయినారు. ఆనాటి పోరాటం దేశ చరిత్రలోనే గొప్ప పోరాటంగా నిలిచిందని ఈ ఉద్యమంతో రాష్ట్రంలో ప్రభుత్వమే మారిపోయిందని, పాలకవర్గాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించిన ప్రతిసారి సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు పోరాటాలు జరుగుతుంటాయని అన్నారు. ఈ పోరాటం తర్వాత ప్రజలపై భారాలు వేయటానికి ప్రభుత్వాలు వెనకంజ వేశాయని ఈ పోరాట స్ఫూర్తితో మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, గోగ్గల ఆదినారాయణ, గౌరీ నాగేశ్వరరావు, నిమ్మల మధు, ఉకంటి రవికుమార్, అమల, రామ్మూర్తి, లక్ష్మీ నరసయ్య, ప్రసాదు, దేవేందర్, శ్రీరాములు, రాఘవయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా కొలువుదీరిన గణనాధులు





**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు28:**మండల వ్యాప్తంగా వినాయక చవితి పండుగను పురస్కరించుకొని అన్ని గ్రామాల్లో బుధ వారం మండపాలను ఏర్పాటు చేసి గణనాథులవిగ్రహాలను ఏర్పాటుచేశారు. గ్రామాల్లోయువకులు పోటీలు పడి ఒక్కో గ్రామంలో నాలుగు నుండి ఐదు మండ పాలను ఏర్పాటు చేశారు.ఏర్రుపాలెం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను కొప్పు పరమేశ్వరరావు, నందనంపాటినాగేశ్వరరావు,దూపుకుంట్ల అప్పారావులుపంపిణీచేశారు.నవరాత్రులు నిర్వహించే మండపాల వద్ద నిర్వాహ కులు జాగ్రత్తలు తీసుకోవాలి ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు.వర్షాలు పడుతున్న కారణంగా మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా కమిటీలు జాగ్రత్త లు తీసుకోవాలని ఎర్రుపాలెం విద్యుత్ ఏఈ అనూషసూచించారు.మండపాలలో ఏర్పాటు చేసిన విద్యుదీకరణ ఎప్పటి కప్పుడు పరిశీలించుకుని విద్యుత్ ప్రమా దాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసు కోవాలని,మండపాల వద్ద విద్యుత్ వైర్లు క్రిందకువేలాడేట్లుగాలేకుండాచేయాలన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జలమయమైన రోడ్లు, వంతెనలు,వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు..

### అత్యవసర సమయాల్లో డయల్ 100, 1077

### ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం నవభూమి, ఆగస్టు 28:** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. ఎవరు కూడా చేపల వేటకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. ఇవాళ కూడా ఇదే పరిస్థితులు వుండే అవకాశం ఉందని వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం అందిచాలని సూచించారు.

# యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

- రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా





**కొత్తగూడెం ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** డిమాండుకు అనుగుణంగా రైతులకు యూరియా సరఫరా చేయడంలో కేంద్రంలోని మోడీ సర్కార్ పూర్తిగా విఫలమైందని సిపిఐ,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల నాయకులు ఆరోపించారు. యూరియా కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎస్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండల తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులకు సకాలంలో యూరియా అందకపోవడం రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తామని చెప్పిన కేంద్రం ఇప్పటివరకు 5.62 లక్షల మెట్రిక్ టన్నుల యురియానే అందించి చేతులు దులుపుకుందని, దీంతో యూరియా కొరత ఏర్పడి రైతులు దిక్కుతోచని స్థితిలోకి చేరారని, ఇప్పటికే అప్పులఊబిలో కూరుకుపోయిన రైతులు యూరియా కొరతతో మరింత నష్టాలబారినపడి ఆత్మహత్యలకు ప్రేరేపించబడే ప్రమాదం పరిస్థులు ఏర్పడ్డాయన్నారు. తక్షణమే డిమాండుకు అనుగుణంగా యూరియా సరఫరా చేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, దీటి లక్ష్మీపతి, జక్కుల రాములు, దారా శ్రీనివాస్, నూనావత్ గోవిందు, గుత్తుల శ్రీనివాస్, షాహీన్, నీడాల సుధాకర్, రాంజీ, కోడి లింగయ్య, జలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో వినాయకుడికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక పూజలు

- భక్తి తాళ నృత్యం ప్రతి ఉత్సవంలో భక్తులు నేర్చుకుని పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పిలుపు
- అలరించిన భక్తితాళ నృత్యం





**భద్రాచలం ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచన మేరకు ఈ నృత్యాన్ని స్వచ్ఛందంగా నేర్చుకొని, వినాయక చవితి సందర్భంగా భద్రాచలంలోని బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో ప్రదర్శించినందుకు కళాకారులను, యువతను అభినందించారు. భక్తి భావనను ప్రేరేపించడం, యువతలో సాంప్రదాయ విలువలను పెంపొందించడం కోసం భక్తి తాళ నృత్యం దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. పావళి నృత్యం, మహారాష్ట్ర వార్కరి సంప్రదాయంలోని టాళ్%-%మృదంగ జుగల్బండి ఆధారంగా ఉన్న ఈ నృత్యాన్ని జిల్లాలోని యువత, కళాకారులు కలెక్టర్ సూచన మేరకు స్వచ్ఛందంగా నేర్చుకుంటున్నారు. భద్రాచలంలోని మండపంలో వినాయక చవితి సందర్భంగా బుధవారం ఈ నృత్యం ప్రదర్శించగా, కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ ప్రత్యక్షంగా పాల్గొని పూజలు చేసి భక్తులతో కలిసి భజన కార్యక్రమంలో పాల్గొని పావలి నృత్యాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాద్రి మహారాజ్ వినాయక భక్తి మండలి లో ప్రదర్శించిన భక్తినాట్యం మహారాష్ట్ర సాంప్రదాయం కాదని దేశం యొక్క సాంప్రదాయ నృత్యమని, వినాయక చవితి పండుగ దేశ సంస్కృతి సాంప్రదాయాలను పెంచడానికి ఇటువంటి కళాత్మకమైన నృత్యాలు శరీరం మొత్తం కదలికలై ఎక్సర్సైజ్ చేసినట్లు అవటమే కాక మన శరీర ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని దీనివలన ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉంటాడని అన్నారు. భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సన్నిధిలో ఇకపై ప్రతి ఉత్సవంలో ఈ నృత్యం కొనసాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అందరూ స్వచ్ఛందంగా నేర్చుకుని భక్తిశ్రద్ధలతో దీనిని కొనసాగించాలని, ముఖ్యంగా యువత ఈ మార్గంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తద్వారా భావితరాలకు సంప్రదాయాలపై, భక్తిశ్రద్ధలపై మక్కువ పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి మహారాజ్ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# జ్యూడిషల్ అదనపు మేజిస్ట్రేట్‌గా బాధ్యతలు స్వీకరించిన దుర్గా భవాని



**భద్రాచలం ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ అదనపు మేజిస్ట్రేట్‌గా దుర్గాభవాని గురువారం కోర్ట్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూసల శ్రీనివాసా చారి, న్యాయవాదులు పుష్ప గుచ్ఛముతో సన్మానించారు. మేజిస్ట్రేట్ దుర్గా భవాని హైదరాబాద్‌లో పాఠశాల విద్యను కేంద్రీయ విద్యాలయం, గోల్కొండలో పూర్తి చేశారు. సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్, బేగంపేట లో బి.కాం ఆనర్స్ చేశారు. తల్లిదండ్రులు ఇద్దరూ న్యాయవాదులే కావడంతో చిన్ననాటి నుంచే న్యాయరంగంపై ఆసక్తి పెంచుకున్నారు. కార్పొరేట్ ఉద్యోగ అవకాశాలను వదిలి న్యాయవృత్తిని ఎంచుకొని, మేజిస్ట్రేట్ కావాలన్న సంకల్పంతో ముందుకు సాగారు.తన విద్యా, వృత్తి ప్రయాణంలో గురువులు, ఉపాధ్యాయులు, సహకారం, స్నేహితులు, ముఖ్యంగా కుటుంబ సభ్యుల సహకారం తో ఈ స్థాయికి చేరుకున్నాని మేజిస్ట్రేట్ దుర్గా భవాని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని పెండేకంటి లా కాలేజ్ మూడు సంవత్సరాల కోర్స్ లో ఎల్.ఎల్.బి. పూర్తి చేశారు. తరువాత హైదరాబాద్‌లోని వివిధ ట్రయల్ కోర్టులు, హైకోర్టులోనూ తన తల్లిదండ్రుల మార్గదర్శకత్వంలో ప్రాక్టీస్ చేస్తూ, సమాంతరంగా జ్యూడీషియల్ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. 2022 సెప్టెంబర్ 16న న్యాయవాదిగా నమోదు అయి, క్రమంగా కృషి చేసి, భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ అదనపు మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు.ఈ కార్యక్రమం లో న్యాయవాదులు జాయింట్ సెక్రటరీ బి. శారద, పేరాల వెంకటేశ్వర్లు, సౌజన్య కార్తీక్, ఇసంపల్లి శ్రీనివాస్, బండారు రమాదేవి, లక్ష్మన్, కోర్ట్ సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ డివిజన్‌లో వినాయక చవితి ఉత్సవాలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావులు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 29:** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. సుమిత్ర నగర్ కనకదుర్గమ్మ గుడి, గాంధీ హైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వడ్డేపల్లి ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్, చైతన్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీరామ యూత్ అసోసియేషన్ సుమిత్ర నగర్, కూకట్పల్లి రామాలయం గుడి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయకుని ప్రతిష్టలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, రంగారావులు పాల్గొన్నారు. స్థానికులు, సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై గణనాథుని ఆశీర్వాదాలు పొందారు.

## సీఎం సహాయనిధి నుంచి మహిళకు రూ.4 లక్షలు అందజేసిన బండి రమేష్



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 29:** కూకట్పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ రాజు కాలనీకి చెందిన రాసమల్ల అనసూయ(69) అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. వైద్యులు ఆమెకు స్టంట్, ఐవీఎల్ బెలూన్ సర్జరీ చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఆమె కుమారుడు రాజేందర్ సహాయం కోసం కూకట్పల్లి కాంగ్రెస్ నేత గొట్టుముక్కల వెంకటేశ్వరరావును సంప్రదించారు. ఆయన సూచనల మేరకు స్థానిక నాయకుడు బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేశారు. ప్రభుత్వ పెద్దల సహకారంతో అనసూయ చికిత్స కోసం 4 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. ఈ మొత్తానికి సంబంధించిన లెటర్‌ను కూకట్పల్లి హేమదుర్గ భవన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ బాధితురాలి కుమారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ లక్ష్మయ్య, కొప్పిశెట్టి దినేష్, సాధు ప్రతాప్‌రెడ్డి, గంధం రాజు, ఆకారం అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాసమల్ల కుటుంబం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్, వెంకటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపింది.



**జీడిమెట్ల వెన్నెలగడ్ చెరువు వద్ద కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ తో నరసింహంతో భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు ఆకులు సతీష్ తదితరులు, నవభూమి/, కుత్బుల్లాపూర్,**

# అమరవీరుల స్ఫూర్తితో పోరుబాట

- **కేంద్ర విద్యుత్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి**
- **సిపిఎం నాయకులు జే ఏ రమేష్ పిలుపు**



**భద్రాచలం ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** బషీర్బాగ్ అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర విద్యుత్తు సవరణ చట్టం అమలుకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జే రమేష్ పిలుపునిచ్చారు. బషీర్బాగ్ అమరవీరుల 25వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా అమరవీరుల చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జే రమేష్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏ.జె రమేష్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పరిపాలిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి విద్యుత్తు చార్జీలు పెంచడం జరిగిందని పెంచిన విద్యుత్ చార్జీ లోపు ఉపసంహరించుకోవాలని, నాడు సిపిఎం పార్టీ మరియు వామపక్ష,ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం జరిగిందని అన్నారు. 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఆ ఉద్యమాన్ని నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీవ్రంగా అనిచేందుకు ప్రయత్నించిందని, భాష్ప వాయు గోళాలు, వాటర్ ఫిరంగిలు, కాల్పులు జరిపి ముగ్గురి ప్రాణాలను పొట్టన పెట్టుకుందని అన్నారు. ఆనాడు జరిగిన ప్రజా ఉద్యమం ఫలితంగా నేటి వరకు విద్యుత్తు చార్జీలు పెంచడానికి ఏ ప్రభుత్వము సాహసించలేదని అన్నారు.. నేడు అదే తెలుగుదేశం ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో స్మార్ట్ మీటర్లు పెడుతుందని దానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడుతున్నారని అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కేంద్ర విద్యుత్ సవరణ చట్టం లో భాగంగానే ఆంధ్రాలో మీటర్లు పెడుతున్నారని, తెలంగాణలో కేంద్ర విద్యుత్ సవరణ చట్ట%శీ% అమలును రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కేంద్ర విద్యుత్ సవరణ చట్టం వలన రాష్ట్ర ప్రభుత్వ అధికారాలు కేంద్ర ప్రభుత్వం చేతిలో కేంద్రీకరించబడతాయని అందుకోసం కేంద్ర విద్యుత్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, కే బ్రహ్మచారి,జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు, కొలగాని రమేష్,ఎస్ భూపేంద్ర రాఘవయ్య, కోరాడ శ్రీనివాస్, సుబ్బలక్ష్మి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# మండల వ్యాప్తంగా భారీ వర్షాలు





**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు 28 :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయు గుండం ప్రభావంతో గత రెండు రోజులుగా మండల వ్యాప్తంగా భారీగా వర్షాలు దంచి కొడుతున్నాయి.వర్షాలకు మండలంలోని కట్టలేరు నదికి పెద్దఎత్తున వరద రావడం తో నిండుగా ప్రవహిస్తుంది.మండల పరిధి లోని రామన్నపాలెం-ఇనగాలి-మొలుగు మాడు గ్రామాల మధ్యన గురువారం రోడ్డుపైకి భారీగా వరద నీరు రావడంతో ఆ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచి పోయాయి.ఆ గ్రామాల్లోవరిపంట మొత్తం నీటిలోమునిగిపోయింది.తక్కెళ్ళపాడు-బనిగండ్లపాడు మధ్యన రోడ్డుపైకి భారీగా నీరు రావడంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలునిలిచిపోయాయి.అదే విధంగా బీమవరం-మామునూరు గ్రామాల మధ్య వాగులుపొంగిపొర్లుతున్నాయి.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతోమండ లానికి ఎగువ ప్రాంతం కృష్ణా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు మండలానికి భారీగావరద వస్తుంది.అదేవిధంగా చాలా గ్రామాల్లోభారీ వర్షాలకు నాట్లు వేసిన భూములు నీటిలో మునిగి చెరువులను తలపిస్తున్నాయి.మెట్ట పంటలైన ప్రత్తి, మొక్కజొన్నపంటలు కూడా నీటితో నిండి ఉన్నాయి.తాసిల్దార్ మన్నె ఉషా శారద ఆర్ఐ లు రవికుమార్,జగదీశ్ లతో కలిసి ఎర్రుపాలెం లింక్ రోడ్డు వద్ద ప్రవహిస్తున్న వరద నీటిని పరిశీలించారు.జమలాపురం పెద్ద చెరువు పూర్తిగా నిండిపోయి అలుగు పొర్లిఎరుపాలెంవరకుభారీగానీరువస్తుంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీగా కురుస్తున్న వర్షాల ప్రభావంతో వాగులు,కాలవలు పొంగి ప్రవహించే అవకాశం ఉన్నదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

# సమాజహితుడు జడల వెంకటేశ్వర్లు

- **సంస్మరణ సభలో వక్తలు**



**కారేపల్లి, నవభూమి , ఆగష్టు 28:** సమాజహితుడు తెలంగాణ ఉద్యమనేత అమరజీవి జడల వెంకటేశ్వర్లు అని వివిధ పార్టీల నాయకులు కొనియాడారు. గురువారం మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నేత జడల వెంకటేశ్వర్లు సంస్మరణ సభ కారేపల్లిలో జిన్నింగ్ మిల్‌లో జరిగింది. ఈసందర్భంగా జరిగిన సభలో టీజేఎస్ రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్‌రావు, అఖిలభారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య యాదవ్ లు అన్నారు. కమ్యూనిజం భావంను బలంగా నమ్మే అమరజీవి జడల వెంకటేశ్వర్లు, తెలంగాణ ఉద్యమంలో ధ్కైర్యంగా ముందుండి పోరాడారన్నారు. కారేపల్లిలో అన్ని వర్గాలను కదిలించి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ సాధించిన తర్వాత కూడా ప్రజా సేవకు అంకితమైన మహా నేత జడల అని అన్నారు. ఆయన లేని లోటు కుటుంబానికే కాక ఈప్రాంత ప్రజలందరికి తీరనిదన్నారు. ఈకార్యక్రమంలో కారేపల్లి, కామేపల్లి సొసైటీ చ్కెర్మన్లు దుగ్గినేని శ్రీనివాసరావు, పుచ్చకాయల వీరభద్రం, న్యాయవాది నర్సింగ్ శ్రీనివసరావు, సీపీఐ(ఎం) నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, కే.నరేంద్ర, తలారి దేవప్రకాశ్, కొత్తూరి రామారావు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నం వీరేందర్, హన్మకొండ రమేష్, ఎస్‌కె.గౌసుద్దీన్, భూక్యా చందు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ దేవ్లానాయక్, అడ్డగోడ ఐలయ్య, బానోత్ రాంమ్మూర్తి, మేదరి వీరప్రతాఫ్(టోనీ), మల్లెల నాగేశ్వరరావు, ఆదెర్ల రాములు, బొల్ల రమేష్, మాస్ ల్కెన్ నాయకులు గుగులోత్ తేజ్యానాయక్, యాదన్ సంఘం నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్, మలిదు వెంకటేశ్వర్లు యాదవ్ కడారి వెంకట్ యాదవ్, దేగల ఉపేందర్ యాదవ్,పల్లపాటి ఉపేందర్ యాదవ్, టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు రాజేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు. లినివాళ్లు ఆర్పించిన ఎంపీ, ఎమ్మెల్సీలు ఉద్యమ నేత జడల వెంకటేశ్వర్లు సంస్మరణ కార్యక్రమానికి ఖమ్మం ఎంపీ వద్దిరాజు రవీచంద్ర, ఎమ్మెల్సీ తాత మధులు హాజరైనారు. జడల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట దిండిగల రాజేందర్, లాకావత్ గిరిబాబు, వాంకుడోత్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్రాహ యాత్రకై సౌదీ అరేబియా వెళ్లిన ముజీబ్: పవిత్రమైన కాబా స్థలంలో ప్రార్థన

### యూనియన్, కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డా.ఎస్‌యుమ్ హుస్సేని (ముజీబ్) తన కుటుంబ సభ్యులతో



**ఖైరతాబాద్ ఆగస్టు 28 (నవభూమి ప్రతినిధి):**-ఈనెల 26వ తేదిన టిఎన్జఓస్ యూనియన్, కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.యుమ్. హుస్సేని (ముజీబ్) తన కుటుంబ సభ్యులతో పవిత్ర మాసం లో ఉమ్రాహ యాత్ర కై సౌదీ అరేబియా వెళ్లరు. పవిత్రమైన కాబా ప్రార్థన స్థలంలో ముజీబ్ ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రివర్యులు, నాయకులు, ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని మనసారా అల్లాహ్ ని ప్రార్థించారు. సకాలంలో వర్షాలు పడుతున్నందుకు రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని అలాగే ఉద్యోగుల కోరికలు అన్ని అతి త్వరలో నెరవేర్చాలని అల్లా అని కోరుకున్నారు. టీ.ఎన్.జి.ఓస్. యూనియన్ కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్, కేంద్ర సంఘం నేతలు, 33 జిల్లాల కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని,భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది, అన్ని రంగాల్లో ముందుకు వెళ్ళాలని మనసారా అల్లాను ప్రార్థించినట్లు మీడియా ప్రతినిధులకు తెలియ చేశారు.

## వైభవంగా భరత్‌నగర్ కాలనీలో వినాయక పూజలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ పట్లోళ్ల నాగిరెడ్డి



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 29 :** కూకట్పల్లి భరత్‌నగర్ కాలనీ హరిహరక్షేత్రంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పట్లోళ్ల నాగిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు టి. కృష్ణసూరి వినాయక పూజా కార్యక్రమాలను నిర్వహించి వినాయక వ్రతకథ ప్రవచనం చేశారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు, భక్తులు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారిని సేవించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించామని నాగిరెడ్డి తెలిపారు.

## గణనాదున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 28:**(నవభూమి ప్రతినిధి)నియోజక వర్గం పరిధిలో చింతల్ డివిజన్ ఎన్.ఎల్.బి నగర్ లో వినాయక చవితిసందర్భంగా వినాయక మండపాన్ని దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గారులి ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శివ శెట్టి, శ్రీనివాస్, కార్తీక్ తదితర నాయకులు పాల్గొన్నారు



## సమష్టిగా పనిచేసే కెసిఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలి

- బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చేలాగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలి
- జిల్లాలో పర్యటించనున్న కేటీఆర్‌కు ఘన స్వాగతం పలకాలి
- మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు




**కొత్తగూడెం ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** పోరాటాల చరిత్ర కలిగిన టిఆర్ఎస్ పార్టీని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడంతో పాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను తిరిగి ముఖ్యమంత్రి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి, వనమా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా చేసిన పది సంవత్సరాలు పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలు గడుస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆరోపించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతాంగనికి అవసరమైన యూరియా బస్తాలను అందించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను అమలు చేయలేక మాట్లాడితే గత ప్రభుత్వం అంటూ అబద్ధపు ప్రజారాజ చేస్తూ కాలం నిలబెడుతున్నారని ఎద్దేవా చేశారు. త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించి నియోజకవర్గంలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపు ద్వారానే రాష్ట్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అంతేగాక ప్రతి గ్రామంలో నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి పార్టీని బలోపేతం చేయడమే కాకుండా కెసిఆర్ ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాల్సింది బాధ్యత అందరిపై ఉందన్నారు. అంతేకాక పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించిన సందర్భంగా ఆయన పర్యటనను జయప్రదం చేసే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రాష్ట్ర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో హై లెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి కృషి

- జలమయమైన లోతట్టు ప్రాంతాలు, పొంగుతున్న వాగులను పరిశీలించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- అప్రమత్తమైన మండల అధికారులు సహాయక చర్యలు






**జూలూరుపాడు, ఆగస్ట్ 28 (నవభూమి ప్రతినిధి):**-బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో అనేక గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి.మండల కేంద్రానికి రాక పోకలు స్తంభించి జనజీవనం అస్తవ్యస్తమైంది. జూలూరుపాడు పాపకొల్లు మధ్య తుమ్మల వాగు పొంగి పొర్లటంతో రాక పోకలు కొంత సేపు స్తంభించిపోయాయి. వరి పొలాలు నీట మునిగాయి.పుల్లుడు తండా వద్ద పెద వాగు ఉధృతి పెరగడంతో అన్నార్ పాడు గుండ్ల రేవు,పడమట నర్సాపురం బేతాళ పాడు మధ్య రాక పోకలు స్తంభించాయి. వినోభా నగర్ గ్రామంలో లోతట్టు ప్రాంతాలు జలమయమై నివాస ప్రాంతాలలో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు.సమాచరం తెలుసుకున్న స్థానిక వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ మండల పరిధిలోని పడమట నర్సాపురం, బేతాలపాడు మధ్యగల తుమ్మల వాగు వరద ప్రవాహాన్ని అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మండల వ్యాప్తంగా ఐదు,ఆరు ప్రాంతాలలో వర్షాకాలం వరదల వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, దానికి లో లెవెల్ బ్రిడ్జి లే కారణమని అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి భవిష్యత్తులో హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణాలకు కృషి చేస్తానని తెలిపారు. వాగు పరివాహక ప్రాంతాలలో దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అన్ని పంచాయతీలలో గ్రామస్తులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రాత్రి కురిసిన భారీ వర్షాలకు వాగులు పొంగి లోతట్టు ప్రాంతాలు జలమయమైన సమాచారం తెలుసుకున్న మండల అధికారులు అప్రమత్తమై క్షేత్ర స్థాయిలో పర్యటించి సహాయక చర్యలలో పాల్గొన్నారు.స్థానిక సిబ్బందిని అప్రమత్తం చేసి వాగులు దాటకుండా పోలీస్ యంత్రాంగం సి ఐ శ్రీ లక్ష్మి ఆధ్వర్యంలో ఎస్సై రవి పోలీస్ సిబ్బందిని పహారా ఏర్పాటు చేశారు.తహశీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి స్వయంగా పర్యవేక్షించి ప్రజలను అప్రమత్తం చేశారు.

## గణపతి పూజలో ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే,మాజీ స్పీకర్





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 28**(నవభూమి ప్రతినిధి)వినాయక చవితి ఉత్సవాల భాగంగా శంభీపూర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకున్న కూకట్పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణా రావుతో కలిసి పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి అని వేడుకున్నారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.గణపతి పూజలో పాల్గొన్న శాసన మండలి సభ్యులుఈరోజు వినాయక చవితి సందర్భంగాశంభీపూర్కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకున్న శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదన చారి గారితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి అని కోరుకుంటూ.. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి గారు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గణనాథుడి కృపా కటాక్షాలు ప్రజలపై సంపూర్ణంగా ఉండాలి : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్– ఆగష్టు 28:(నవభూమి ప్రతినిధి)** గాజుల రామారం డివిజన్ లోని మిథిలా నగర్ లో "మిథిలా సేవా సంఘ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆ గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారువిఘ్నాలను తొలగించే దైవం ఆ వినాయకుడి ఆశీస్సులు ప్రజలపై సంతోషంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మిథిలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు మిథిలా సేవా సంఘ్ నాయకులు రవీంద్రనాథ్ ఠాగూర్, చెంగల్ రాయుడు, పోతినేని ప్రవీణ్, చంద్ర మోహన్, విజయ్, శ్రవణ్, వెలగపూడి శ్రీనివాస్, రమేష్, వెంకట్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, శ్రీకర్ గుప్తా, సాంబశివ రెడ్డి, చిన్నా చౌదరి, స్వామి, వైఎస్, శివనాయక్, ప్రసాద్, అర్పితా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బాచ్ పల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యను పరిష్కరిస్తా: అడిషనల్ కలెక్టర్ విజయేంద్రరెడ్డి



**మేడ్చల్(నవభూమిబ్యూరో)** :జిల్లా అడిషనల్ కలెక్టర్ని మర్యాదపూర్వకంగా కలిసిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 20, 21, 22, 23 డివిజన్లలో శ్రీ సాయి నగర్, దేవేందర్ నగర్, ఆదిత్య కాలనీ, బాచుపల్లి డబల్ బెడ్ రూమ్స్, రామకృష్ణ ఎంక్లేవ్, వాసవి లేఔట్, ప్రశాంతి గోల్డెన్ హిల్స్ స్మశాన వాటిక కొరకు పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి అతిత్వరలో వారి సమస్యని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ నాయకులు, సీనియర్ నాయకులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**మేడ్చల్ – ఆగష్టు 28బీ(నవభూమి ప్రతినిధి)**వినాయక చవితి సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్నివహించిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తదితరులు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ ఖర్చుతో ఇటుకలు

- నాణ్యమైన ఇటుకలు అందించడానికి ప్రత్యేక చర్యలు
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్







**మణుగూరు ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మరియు ఉపాధి హామీ పథకం పనులకు నాణ్యమైన ఇటుకలను తక్కువ ఖర్చుతో అందించడానికి మణుగూరు మండలం దమ్మక్కపేట సమీపంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్) వద్ద ఫ్లై యాష్ వినియోగంతో నాణ్యమైన ఇటుకలు తయారీ విధానాన్ని గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇటుకల తయారీ విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. జిల్లాలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మరియు ఉపాధి హామీ పథకం పనులలో అధిక నాణ్యత కలిగిన నిర్మాణ సామాగ్రి అందించడం ప్రధాన లక్ష్యం అని కలెక్టర్ తెలిపారు. ఫ్లై యాష్ వినియోగం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని, ఉత్పత్తి తర్వాత మిగిలిన వ్యర్థ పదార్థాన్ని సమర్థవంతంగా వినియోగించి ఇటుకలని తయారుచేసి ఉపయోగించవచ్చని చెప్పారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా విస్తృతంగా ఇటుకలను తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మరియు ఉపాధి హామీ పథకం పనుల్లో అధిక నాణ్యత కలిగిన నిర్మాణ సామాగ్రి అందించడం ముఖ్యమైనది అని, ఇసుక, సిమెంట్, ఫ్లై యాష్ మరియు మట్టి (క్లే) మిశ్రమాలతో ఇటుకలు తయారీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ధరలో, నాణ్యమైన ఇటుకలను అందించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. వీటిపై విస్తృత ప్రచారం జరగడం ద్వారా జిల్లాలో పెద్ద ఎత్తున ఇటుకల తయారికి దోహదం అవుతుందని, తద్వారా లబ్ధిదారులు నేరుగా లాభపడగలరని తెలిపారు. ఆగస్టు 30న బీటీపీఎస్లో మూడు మిషన్ల ద్వారా వివిధ మిశ్రమాలతో నాణ్యమైన ఇటుకలను తయారుచేసే విధానంపై శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించడుతుంది అని, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, ఔత్సాహికులు పెద్ద ఎత్తున పాల్గొని శిక్షణ పొందవచ్చని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్లు, సూపర్డెంట్ ఇంజనీర్లు, పంచాయతీరాజ్ అధికారులు, ఉపాధి హామీ పథకం అధికారులు, గృహ నిర్మాణ విభాగ ఇంజనీర్లు, మణుగూరు తాసిల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీవో వెంకటేశ్వరరావు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు పదోన్నతులు వెంటనే కల్పించాలి

- టీఎస్ టి డబ్ల్యూ టి యు రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్ డిమాండ్ చేశారు





**పాల్వంచ టౌన్ ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల పదోన్నతులు, సి ఆర్ టి ఉపాధ్యాయుల సర్వీస్ ను కొనసాగించాలని, భాషా పండితులు, పీ.ఈ.టీ.లను పోస్టుల్లో ఉన్నతీకరణ, అకాడమీ ఇన్స్ట్రక్టర్ల వేతనాలను పెంచాలని గురువారం టీఎస్ టి డబ్ల్యూ టి యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి రాములు నాయక్, అశోక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య మంత్రి సలహాదారులు హార్కర. వేణుగోపాలరావు లను కలిసి గిరిజన సంక్షేమ శాఖ లో సుదీర్ఘంగా చర్చించి సమస్యల సాధన పై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు వేణుగోపాల్ రావు మాట్లాడుతూ అతి త్వరలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తో టీఎస్ టి డబ్ల్యూ టి యు రాష్ట్ర నాయకులతో సమావేశం ఏర్పాటు నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం టీఎస్ టి డబ్ల్యూ టి యు రాష్ట్ర అధ్యక్షులు రాములు నాయక్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల పదోన్నతులు, సి ఆర్ టి ల ఉపాధ్యాయుల కొనసాగింపు ఉత్తర్వులను, అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ ల వేతనాల పెంపుదల త్వరలో విడుదల చేయాలని సెక్రెటరి ని కోరారు. ఈ సందర్భంగా టీఎస్ టి డబ్ల్యూ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ, ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల లో పెండింగ్ బిల్లులు, ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బిల్లులను అదేవిధంగా గత ఐదు నెలల నుండి వేతనాలు అందక సి ఆర్ టి ఉపాధ్యాయులు పాఠశాల విధులను నిర్వహిస్తున్నారు. సి ఆర్ టి లను వెంటనే వైయస్సాగించే ఉత్తర్వులను ఇచ్చే విధంగా చూడాలని ఆయన అధికారులను కోరారు. రెవిన్యూ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గిరిజన సంక్షేమ శాఖ లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అన్ని విషయాలను అతి త్వరలో గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల పదోన్నతులు, సిఆర్టి ల సమస్యలు, పండిట్, పి. ఈ. టీ ల అప్ గ్రేడేషన్, సమస్యల అతి త్వరలో పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# పూజలు నిర్వహించిన కేఎం ప్రతాప్

**కుత్బుల్లాపూర్ – ఆగష్టు 28:(నవభూమి ప్రతినిధి)**వినాయక చవితి సందర్భంగా,కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో, శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపంలో, వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు , శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మన్, పెద్దలు, కె.యం. ప్రతాప్ కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్మాట్లాడుతూ, శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలనివేడుకున్నానన్నారు,కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకువినాయచవితిశుభాకాంక్షలనుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో,శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, కుత్బుల్లాపూర్ గ్రామ వాసులు, తదితరులు పాల్గొన్నారు.